# కథ


(గత సంచిక తరువాయి)

"మనది మధ్య తరగతి కుటుంబం. నేను ఆస్తిపాస్తులు లేనివాడిని. అయినా తండ్రిగా శాయశక్తులా నిన్ను చదివిస్తాను. ఈ కాలంలో తండ్రిగా నేను నీకు ఇవ్వగలిగిన ఆస్తి చదువు.-నేను టెన్త్ క్లాసు మెరిట్‌లో పాసైన రోజు నన్ను ఆశీర్వదిస్తూ మా నాన్నగారన్న మాటలు."

గీత జీవితానుభవాలు మొహంలో ప్రతిఫలిస్తోంటే మాట్లాడటం మొదలెట్టింది, కావ్య. నిజంగా ఆ క్షణంలో కావ్య మనసు అనుభవాలను తోడుతోంది.

# సుస్నేహో జీవితం

**- కేశిరాజు ఫణిప్రసాద్**



"అవి నాన్నగారు మామూలుగా అన్న మాటలు కావు. నీ ప్రవర్తనలోనూ, నీ స్వభావంలోనూ ఎంతో అప్రమత్తంగా ఉండాలి. చదువుకుంటూ మంచి పేరు తెచ్చుకోవాలి అని అర్థముంది. నా జీవనచిత్రానికి నాన్నగారు ఊహించిన రూపరేఖలు.

"కాలేజీలో గడిపే కాలం మనసుల మీద తన ప్రభావం చూపిస్తుంది. ఎందుకన్నానంటే ఒకే కాలంలో మనిషి ఓ వాతావరణానికి, ఇంటి సంప్రదాయాలకు సమన్వయం పాటిస్తూ ఉండాలి" కావ్య మాటల్లో ఎంతో అర్థముంది. కాలేజీలో ఎంతో మంది స్నేహితులు. వాళ్లలో స్కూల్లో నాతో కలిసి చదువుకున్న చిన్ననాటి స్నేహితులు, ఎటువంటి అరమరికలు లేకుండా అందరం సఖ్యంగా ఉండేవాళ్లం. స్నేహితులు కాలేజీలో ఉంటే కళ్ల ముందుండేవాళ్లు. ఇంటికొచ్చాక నా మనసును పరవశింపచేస్తూ ఉండేవాళ్లు. ఇక్కడ ఒక ముఖ్యవిషయం చెప్పాలి. స్నేహమంటే కబుర్లు, కాలక్షేపం కాదు. కలిసి చదువుకోవటం, ఒకరికొకరం పోటీగా చదువుకొనేవాళ్లం."

స్నేహితుల్లో ఇటువంటి అవగాహన ఉండటం ఎంతో అరుదైన విషయం. ఇది కావ్య మాటల్లో నేను తెలుసుకున్న కొత్త విషయం.

"మంచి పుస్తకాలు దొరకటం గొప్ప, మంచి స్నేహితులు దొరకటం అంత కన్నా గొప్ప" కావ్య మాటలకు నా హృదయం స్పందిస్తోంది. "ఆదివారాలు సెలవు రోజుల్లో ఒకరింటికి మరొకరం వెళ్లి ఎవరెవరు ఏంచదివేది ఒకరికొకరం చర్చించుకొనేవాళ్ళం. మరో ముఖ్యవిషయమేమంటే మా స్నేహంలో ఆడపిల్లలు, మగపిల్లలు కలిసి మెలసి ఉండేవాళ్లం. ఇంకా చెప్పాలంటే మాదొక ప్రత్యేకమైన ప్రపంచం. మా మనసులన్నీ స్నేహానికే అంకితం.!" ఈ మాటలంటున్నప్పుడు కావ్య మాటల్లో ఒక ఆర్ద్రత, ఒక ఆరాధన!అదే క్షణంలో నేనూ స్నేహభావాన్ని ఆస్వాదిస్తున్నాను.

"అప్పుడే మాకు తెలియకుండా ఒక పొరపాటు జరిగింది!"

కావ్య మాటలు వింటున్న నేను ఒక్కసారిగా ఉలిక్కిపడ్డాను. మనసులో భయం...!

"నన్నూ, నా స్నేహితులను మా చుట్టుపక్కల వాళ్లు గుచ్చి గుచ్చి చూస్తున్నారు. అంతే, మా ప్రమేయం లేకుండానే మా జీవితాల్లో చేదు రుచి రంగరించబడింది."

'ఎదురు చూడని సంఘటనలు జరిగుంటాయి'కావ్య వైపు చూస్తూ అనుకున్నాను.

"ఒక రోజు కాలేజి నుంచి రావటం ఆలస్యమైంది. చీకటిపడ్డాక ఇల్లు చేరాను. ఇంట్లోకి అడుగు పెట్టబోతూ గుమ్మం దగ్గరే ఆగిపోయాను. మా ఇంట్లో ఇరుగు పొరుగువాళ్లు, మధ్యలో నాన్నగారు. నాలో కంగారు...! ఎందుకంటే నాన్నగారికేమైనా... ఊహించలేని స్థితి.

"కాలేజీ నుంచి ఇప్పుడా రావటం, ఇంత వరకూ ఎక్కడ తిరుగుతున్నావ్" నన్ను చూసి నాన్నగారు అరిచారు.

"శివరామయ్యగారూ


ఇప్పుడు అరుపులు, కేకలు ఎందుకు?" మా పక్కింటాయన వెటకారం.

"కన్నతండ్రికి కోపం రాకుండా ఎలా ఉంటుందండీ? కూతురేమైపోయిందోనని కంగారులో ఎంతమందికి ఫోన్లు చేశారో?"

"కాలేజీలో చదివితే మాత్రం ఆడపిల్లకి తిన్నగా ఇంటికి రావాలన్న ఇంగితం ఉండొద్దూ?"

ఎవరిష్టం వచ్చినట్టు వాళ్లు మాట్లాడుతున్నారు.

"శివరామయ్యగారూ, ఇకనైనా అమ్మాయిని అదుపులో పెట్టండి" అనేసి అందరూ వెళ్లిపోయారు. 'బస్సులు దొరకక లేటైంది' అని చెప్పాలనుకున్నాను. అవమానంతో కుంగిపోయిన మనసు మాట్లాడలేకపోయింది."



చూడటానికి మనుషులే, కాకుల స్వభావం! కావ్య పరిస్థితికి నా మనసు అనుకుంటోంది.

"మూడు రోజులు నాలో నేను కుమిలిపోయాను. ఓదార్పు కావాలి. స్నేహం మనసుని ఓదారుస్తుంది. నా స్నేహితులున్నారు వాళ్లే నా వాళ్లు. కాలేజీకి వెళ్లాను ఎప్పుడూ నన్ను వెతుక్కుంటూ వచ్చేవారు, మరి ఇవాళ వాళ్ల కోసం అటూ ఇటూ నేనే తిరుగుతున్నాను.

"ఒక చెట్టు కింద నా వాళ్లందరూ కనిపించారు. ఆత్రంగా వాళ్లని పలకరించాను. ఎవరూ నాతో సరిగ్గా మాట్లాడలేదు. చిన్నబోతూ నేనే వాళ్లని మాట్లాడించాను. ముభావంగా ఉండిపోయారు. 'దయచేసి నన్ను అర్థం చేసుకోండి నేను చెప్పేది మీరు వినండి...'

"మీ ఇంట్లో జరిగింది మాకు చెప్పకు. మీ నాన్నగారి తొందరపాటు వల్ల మా ఇళ్లల్లో జరగకూడనివి జరిగాయి."

"మాట పడని స్వభావం!" అన్న అపురూప మాటలకి నాకు పీక నొక్కేసినట్టయింది.

గేటు తీస్తున్న చప్పుడు వినిపించింది. అందరం అటు చూశాం. ఒక ముసలాయన, "జానకిరామయ్యా!" అని పిలుస్తూ ఎంతో ఆత్రుతగా లోపలికొస్తున్నాడు. మాస్టారు ఆయన కెదురెళ్లి, "శివరాముడూ! వచ్చావా? నీ కోసమే చూస్తున్నాను" అంటూ చెయ్యి పట్టుకొని లోపలికి తీసుకొచ్చారు. అనుకోకుండా పక్కకు చూశాను.

"మనమేమీ చిన్న పిల్లలం కాదే తప్పిపోవటానికి! కాలేజీలో చదువుకుంటున్నాం. రావటం ఆలస్యం కావొచ్చు, అందుకని పెద్దాలు తీసి మాట్లాడతారా, మీ నాన్నగారితో పాటు మా ఇంటి చుట్టుపక్కల వాళ్లు కూడా నోటికొచ్చనట్టు మాట్లాడతారా?" శైలజ కోపం పట్టలేకపోతోంది.

"మనందరి స్నేహం మా వాళ్లకీ, మీ నాన్నగారికి కూడా తెలుసు. అయినా మీ అమ్మాయిలు ఇట్లానే ఉన్నారా? అంటూ మాట్లాడటానికి మీ నాన్నగారికి మనసెలా ఒప్పిందే?" నిలదీసి మరీ అడిగింది శ్వేత.

"ఆడపిల్లలు, మగపిల్లలు స్నేహంగా ఉంటే వచ్చేది అపనిందలే-అని తెలిసొచ్చేటట్టుగా ప్రవర్తించాడు మీ నాన్న!" సున్నితస్వభావం ఉన్న శరత్ ఈసడింపు.

"చూడు కావ్యా, ఇక నుంచి మనం కాలేజీలోనే కలుసుకుందాం" పవిత్ర నిర్ణయాన్ని అందరూ సమర్థించారు. ఇన్నాళ్లూ మేము ఒకరికొకరం ఆప్తులం. ఇప్పుడు అపరిచితుల్లాగా మిగిలిపోయాం" అంటున్న కావ్యనే చూస్తున్నాను. ఒంటరితనం చుట్టుముట్టేస్తోంటే నిస్సహాయంగా విలవిల్లాడుతోన్న ఆడపిల్ల ఆమెలో కనిపిస్తోంది.

"ఎవరూ లేనిదాన్ని. నాకు నేనే ధైర్యం చెప్పుకోవలసిన బ్రతుకు నాది. నా జీవితం పదిలమనుకున్న

కన్నతండ్రి హృదయం ప్రమాదాలతో పొంచి పొంచి చూస్తూ భయపెడుతోంది.

"చదువూ వద్దు, ఏమీ వద్దు అనుకుంటూంటే, 'నువ్వు చదువు మానేస్తే, ఇప్పుడు ఈ సమయంలో నిందలు నిజాల్ని చేసుకున్నదానివవుతావు. నీ కోసం, ప్రత్యేకించి నీ కోసం, పట్టుదలగా చదువు పూర్తి చెయ్యి" చందూ చేయూతనిచ్చాడు.

"చందూ, నేను ఒకటో క్లాసు నుంచి, మా ఊరి దుంపల బడిలో చదువుకున్నాం. ఇప్పుడు కూడా కలిసే ఉన్నాం. కాలేజీలే వేరు." సందర్భోచితంగా చందూ ఎవరో చెప్పింది.

"అపురూపంగా పెరగవలసిన ఆడపిల్ల, ఒడిదొడుకులలో పడుతూ లేస్తూ ఉంది"-కావ్య మీదున్న ఆత్మీయభావంతో నా గుండె స్పందించింది.

"ఒక రోజు సాయంత్రం వర్షం పడుతోంది. లైబ్రరీకెళ్లి పుస్తకాలు తెచ్చుకుంటున్నా. దారిలో చందూ కలిసి, వాడి సైకిలు మీద నన్ను ఇంటి దగ్గరికి దిగబెట్టాడు.

"నువ్వు లోపలికి రావటానికి వీల్లేదు!" అన్న అరుపుకి నేను చందూ గేటు దగ్గరే ఆగిపోయాం. ఎదురుగా కోపంతో ఊగిపోతున్న నాన్నగారు!

"నాన్నా, మన చందూ ఎవరో కాదు!"

"అవును, ఇవ్వాళ చందూ, రేపు మరెవరో, అటు తరువాతా..." అంటున్న ఆయన్ని చూశాను. ఆయనలో నాకు అనుమానపిశాచం కనపడింది. మొహం మీదే తలుపు లేసుకున్నారు. మళ్లీ ఆయన్ని చూడాలనిపించలేదు. అసలు ఆ ఇంటి వైపే చూడలేదు.

"నేను చెప్పిన విషయాలు శ్రద్ధగా విన్నారు మాస్టారు. మాట్లాడలేని స్థితి. కావ్య చెప్పినవన్నీ విన్నాక ఎంతో ఆలోచించి, నేను, కావ్యని జానకిరామయ్య మాస్టారు వద్దకు తీసుకొచ్చాను.

మాస్టారు కావ్య వైపే చూస్తున్నారు. ఆయన చూపుల్లో కలగాపులగమవుతున్న ఆలోచనలు.

మాస్టారు మాట్లాడకుండా ఉండిపోవటం నేను సహించలేకపోతున్నాను.

"మాట్లాడండి మాస్టారూ! శివరామయ్య అమాయకమైన తండ్రిగానే ఇన్ని అఘాయిత్యాలు చేశాడా? ఒక అమాయకుడుగానే కన్న కూతురి జీవితం వీధుల పాలు చేశాడా?" కావ్య మీదున్న సానుభూతి, మాస్టారి మీ దుండవలసిన వినయాన్ని కర్కశంగా అణగదొక్కేస్తోంది.

"నేనూ అదే ఆలోచిస్తున్నాను. శివరామయ్యతో మాట్లాడాలి. అప్పుడే జరిగింది మనకు తెలుస్తుంది." ఆయన మాటల్లో అర్థం లేదనిపించింది.

"రామకృష్ణా! ఒక్క క్షణం ఓపిక పట్టు." ఏదో ఆలోచిస్తూ మాట్లాడుతున్న మాస్టారిని చూస్తూ, 'తరచి తరచి అడగటం సభ్యత కాదు' వివేకం నన్ను హెచ్చరిస్తోంది.

గేటు తీస్తున్న చప్పుడు వినిపించింది. అందరం అటు చూశాం.

ఒక ముసలాయన, "జానకిరామయ్యా!" అని పిలుస్తూ ఎంతో ఆత్రుతగా లోపలికొస్తున్నాడు.

మాస్టారు ఆయన కెదురెళ్లి, "శివరాముడూ! వచ్చావా? నీ కోసమే చూస్తున్నాను" అంటూ చెయ్యి పట్టుకొని లోపలికి తీసుకొచ్చారు.

అనుకోకుండా పక్కకు చూశాను. అంతవరకూ నా పక్కనే ఉన్న కావ్య, వెళ్లి కిటికీ లోంచి బయటకు చూస్తూ నిలబడింది.

"మా అమ్మాయి వచ్చిందని కబురెట్టావు. ఏదీ, ఎక్కడుంది నా చిట్టితల్లి..?" అటూ ఇటూ చూస్తున్న ఆయన చూపులు నా దగ్గర ఆగిపోయాయి.

"ఇతను రామకృష్ణ, మీ అమ్మాయి కావ్య భర్త" మాస్టారి మాటలు పూర్తి కానివ్వలేదు.

వెంటనే "బాబూ... బాబూ!" అంటూ చేతులు పట్టుకుని కుదిపేస్తున్నాడు.

శివరామయ్యగారు మాట్లాడే స్థితిలో లేరు. ఒక అనిర్వచనీయమైన ఉద్విగ్నత ఆయన్ని ఆవరించింది. మరుక్షణం "అమ్మా కావ్యా!" అంటూ ఎంతో ఆర్తితో పిలుస్తూ కూతురిని చూడాలని తహతహ లాడిపోతున్నాడు.

కావ్య పలకలేదు సరి కదా, తనున్న చోటు నుంచి కదలనైనా లేదు.

"శివరామయ్యా, మీ అమ్మాయి ప్రవర్తన గురించి నాతో ఎన్నో విషయాలు చెప్పావు. తల్లిదండ్రులను ఎదిరించి బ్రతుకుతున్న ఈ కాలం పిల్లల్లో, మీ అమ్మాయి కావ్య కూడా ఒకర్తె అని తెలిసి, అదే నువ్వు చెప్పిన మాటలు విని నీ కంటే ఎక్కువగా నేనెంతో బాధపడ్డాను"-జానకిరామయ్య మాస్టారు అనుకోని విధంగా ప్రస్తావన మొదలెట్టారు.

"మీ అమ్మాయి నిన్ను బాధపెడుతోందని చెప్పావు. కాని నువ్వు ఒక ఆడపిల్ల వ్యక్తిత్వాన్ని కించపరిచావని, కంటికి రెప్పలా చూసుకోవలసిన కూతుర్ని ఇంట్లోంచి గెంటేశావన్న విషయం, నువ్వు దాచేశావు. ఈ నిజం ఒక మూడో మనిషి చెపితే గాని నాకు తెలియలేదు. ఎందుకు? నా పెద్దరికానికి తలవంపులు తెచ్చే నీ స్వభావం... ఛీ! ఛీ! తలుచుకోవటానికే నాకు చిన్నతనంగా ఉంది!"

శివరామయ్యగారు తలెత్తారు, కళ్లలో నీళ్లు, ఎవరి సానుభూతికీ నోచుకోని కన్నీళ్లు!

శివరామయ్య తండ్రి కాదు. కూతురిని సైతం అనుమానించిన నీచుడు! ప్రస్తుతం మా అందరిలోనూ ఇదే అభిప్రాయం.

"నేను మధ్యతరగతివాడిని. మా అమ్మాయిని కూడా, నా ఆలోచనలకు, ఆచారవ్యవహారాలకు అనుగుణంగానే పెంచాను. కావ్యది కలుపుగోలు స్వభావం. అందుకే మా అమ్మాయి స్నేహాన్ని, స్నేహితులను ఇష్టపడుతోంది. అందరూ మంచివాళ్లే. తరచుగా మా ఇంటికి వస్తుండేవారు. పరీక్షల టైమ్‌లో ఫోన్ల ద్వారా సబ్జెక్టు గురించి మాట్లాడుకుంటూ పోటీపడి చదువుకునేవారు. ఒక విధంగా చెప్పాలంటే స్నేహితులొస్తే నన్ను కూడా మరిచిపోయేది. ఇది నాకు ఎంతో బాధగా ఉన్నా సర్దుకుపోవటం అలవాటు చేసుకున్నాను..." శివరామయ్యగారు గతం చెప్పటంలో పరిసరాలు మరిచిపోయారు. "స్కూల్లో చదివేటప్పుడు తీసుకెళ్లటం, తీసుకురావటం నా అలవాటు. కాలేజీకి కూడా తీసుకెళదామనిపించేది. 'వద్దు నాన్నా!' అని మా అమ్మాయి బతిమాలేది. కావ్య నా దృష్టికి ఎప్పటికీ పసిపిల్లగానే కనిపించేది. ఒక రకంగా ఇది నా తెలివి తక్కువతనం. ఒక రోజు సాయంత్రం కావ్య కోసం చూస్తున్నాను, ఎంతసేపైనా రాలేదు. చీకటిపడిపోయింది. నాల్లో ఏదో భయం. మాట వరసకు మా పక్కింటాయనతో, 'మా అమ్మాయి ఇంకా ఇంటికి రాలేదండీ' అన్నాను. అంతే, ఈ విషయం క్షణాల మీద మా చుట్టు పక్కలవాళ్లకి తెలిసిపోయింది. అందరూ మా ఇంట్లో చేరిపోయారు. కావ్య స్నేహితుల ఫోన్ నంబర్లున్న డైరీ చూస్తున్నాను. వాళ్లలో ఒకరు డైరీ తీసుకొని ఫోన్లో ఏవేవో మాట్లాడేస్తున్నారు. నా ప్రమేయం లేకుండా ఇంకో ఇద్దరు, ముగ్గురు, 'ఈ రోజుల్లో ఆడపిల్లలు వాళ్లిష్టమొచ్చినట్టుగా తిరుగుతున్నారు' అన్నారు. వాళ్ల మాటలతో ప్రవర్తనతో నా మనసు వికలమైపోతోంది. అనుకోకుండా అనాలోచితంగా కావ్య గురించి చెప్పటమే నేను చేసిన పొరపాటు. సరిదిద్దుకోలేని పెద్ద తప్పు...! శివరామయ్యగారి మాటల్లో పశ్చాత్తాపం.

"ప్రశాంతంగా ఉన్న నా హృదయంలో అనుమానపు అలలు" ఆయన మనసు విప్పిచెప్పిన మాట.

"శివరామయ్యా! ఎవరో ఏదో అన్నారని..." జానకిరామయ్య గారిని మాట్లాడనివ్వలేదు.

"ప్రస్తుతం మన చుట్టూ జరుగుతున్నదేమిటి? పెరుగుతోన్న పిల్లల్లో ఎన్నెన్నో ఆలోచనలు వికసిస్తున్న వ్యక్తిత్వం, భవిష్యత్తు మీద అవగాహన, మంచిచెడుల విచక్షణ. ఇవ్వాళ మన పిల్లల్లో వీటిన్నింటికి ప్రోత్సాహం ఉందా? చదువు కోసం వెళ్లిన అమ్మాయిల బ్రతుకు యాసిడ్లలో కాలిపోతోంది. తను కోరుకున్న ఆడపిల్ల వ్యతిరేకించిందని వాళ్ల గొంతులు కోసేస్తున్నారు." శివరామయ్యగారి ఆత్మక్షోభకు ఈ సమాజమే ప్రత్యక్షసాక్షి.!

"ప్రశాంతంగా ఉన్న నా హృదయంలో అనుమానపు అలలు" ఆయన మనసు విప్పిచెప్పిన మాట. "శివరామయ్యా! ఎవరో ఏదో అన్నారని..." జానకిరామయ్య గారిని మాట్లాడనివ్వలేదు. "ప్రస్తుతం మన చుట్టూ జరుగుతున్నదేమిటి? పెరుగుతోన్న పిల్లల్లో ఎన్నెన్నో ఆలోచనలు వికసిస్తున్న వ్యక్తిత్వం, భవిష్యత్తు మీద అవగాహన, మంచిచెడుల విచక్షణ. ఇవ్వాళ మన పిల్లల్లో వీటిన్నింటికి ప్రోత్సాహం ఉందా? చదువు కోసం వెళ్లిన అమ్మాయిల బ్రతుకు యాసిడ్లలో కాలిపోతోంది. తను కోరుకున్న ఆడపిల్ల వ్యతిరేకించిందని వాళ్ల గొంతులు కోసేస్తున్నారు."

"పేపరు చదువుతోంటే వేదన. టీవీ ఛానళ్లు చూస్తుంటే విషాదం. ప్రశాంతత కోసం ఎటైనా వెడితే వేట! ఆడపిల్ల జీవితం మీద వెటకారంతో కూడిన విమర్శలు!"

ఎంతో ఆవేశంతో మాట్లాడుతున్న శివరామయ్యగారి మాటల్లో నిజం అందరూ ఒప్పుకోవాల్సిన నిజం.

"ఆ రోజు సాయంత్రం వర్షం పడుతోంది. చిన్ననాటి స్నేహితుడు చందూ మా అమ్మాయిని సైకిలు మీద దింపాడు.

"అటు చూడండి, ఇవ్వాళ మళ్లీ ఎవడితోనో ఇంటికొచ్చింది!" పక్కింటివాళ్ల మాటలు. అంతే! విచక్షణరహితంగా ప్రవర్తించాను!"

శివరామయ్యగారి మాటలకి మా అందరి కళ్లల్లో నీళ్లు!

"మా అమ్మాయి తప్పు చెయ్యలేదు. కాదు, తప్పు దారిలో పొరపాటున కూడా అడుగుపెట్టదు! నా రక్తాన్ని పంచుకు పుట్టిన బిడ్డ. నా రక్తాన్నే నేను అనుమానిస్తానా? కాని నా మనసు వశం తప్పింది జరగకూడని అనర్థాలు జరిగిపోయాయి. మరో ముఖ్యమైన విషయం."

"శివరామయ్యా, నిర్భయంగా చెప్పు" మాస్టారు ఓదార్పుగా మాట్లాడారు.

"ఒక ఆడపిల్ల తండ్రిని. నాలో భయం, మా అమ్మాయి బ్రతుకు పట్ల అభద్రత! అందుకే అనుక్షణం మాలాంటివాళ్లం, భయం గుప్పెట్లో బిక్కుబిక్కుమంటూ బ్రతుకుతున్నాం.

"మా ఆడపిల్లల జీవితాలకు భద్రత కావాలి. నీలాంటి తండ్రులు నిర్భయంగా బ్రతకాలి. ప్రతీ కుటుంబానికి రక్షణ కల్పించే మూడో మనిషి కావాలి. ఎవరున్నారు? ఎవరొస్తారు?

"ఈ తండ్రి ఆశ తీరుతుందా? తీర్చేవాళ్లెవరైనా ఉన్నారా?"